ప్రజాశక్తి

ఆదివారం 4 ఆగస్టు 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అంగన్‌వాడీ వర్కర్స్ ప్రమోషన్ ఆర్డర్స్ వెనక్కి తీసుకున్న

అధికారులపై చర్యలు తీసుకోవాలి

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఐసిడిఎస్ ఒంగోలు ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ వర్కర్లకు టీచర్లుగా ప్రమోషన్స్ ఇచ్చిన ఆర్డర్ కాపీలను వెనక్కి తీసుకున్న ఆశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒంగోలు ప్రాజెక్టు పరిధిలో అశ్విని, కీర్తి, సల్మా, భవాని, రంజాన్‌బీ, విజయ అనే అర్హత కలిగిన హెల్పర్స్‌కు జిల్లా కలెక్టర్ జూన్ 25న టీచర్లుగా ప్రమోషన్ ఇస్తూ ఆర్డర్స్ ఇచ్చారని తెలిపారు. వారు తొమ్మిది రోజులుగా విధులు నిర్వహించారని తెలిపారు. జులై మొదటి వారంలో సిడిపిఒ, పీడీ అంగన్‌వాడీ సెంటర్లకు వెళ్లి వారిని భయాందోళనకు గురి చేసి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్స్‌ను వెనక్కి తీసుకున్నారని తెలిపారు. మీరు హెల్పర్స్‌గానే పని చేయాలని వారికి చెప్పారన్నారు. ఈ విషయంపై యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలూ లేవని చెప్పారు. ఇది చాలా దుర్మార్గమైన చర్యఅని వివరించారు. వారి ఆర్డర్స్ కాపీ వారికి ఇచ్చి వెంటనే వారిని టీచర్లుగా కొనసాగించని పక్షంలో అంగన్‌వాడీ వర్కర్లందరినీ ఐక్యం చేసి పీడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లపై జరుగుతున్న రాజకీయ వేధింపులు అరికట్టాలని ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నాలో అంగన్‌వాడీలు, చిరుద్యోగులు, ▶ 2లో

మాట్లాడుతన్న కారుపాల సుబ్బరావమ్మ

యథాతథం..!

- అప్పుడు వాళ్లు..ఇపుడు వీళ్లు
- రేషన్,ఇసుక,గ్రావెల్,మద్యమే ఆదాయ మార్గాలు
- అధికారం మారాక పార్టీల పరంగా నిర్వహాకుల మార్పులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

సిఎం చంద్రబాబు ఓ వైపు తీవ్రంగా హెచ్చరికలు చేస్తున్నారు. ఇసుకలో ఎవరూ తలదూర్చ వద్దంటూ హితబోధ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన దందాలు ఎవరూ చేయవద్దని చెబుతున్నారు. ఆయన మాటలు జనంలో ఆలోచనను కలగజేస్తున్నాయి. పాలనపై ఆయన మార్కు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. పాలనా పరంగా చంద్రబాబుకు గట్టిగా ఉంటారనే భావన జనంలో ఉంది. అయితే క్షేత్రస్థాయిలో ఆయన మాటలను ఎంత మేరకు అమలు చేస్తారన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. ఎందుకంటే ప్రస్తుతం కొన్ని పరిణామాలు చూస్తుంటే దోపిడీ యథాతథం అనిపిస్తోంది. ఆదాయ మార్గాల కోసం వైసిపి ఎంచుకున్న దారిలోనే తెలుగుదేశం నేతలూ వెళుతున్నారు. ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టిన కొందరు అభ్యర్థులు వాటిని ఇపుడే సంపాదించుకోవాలనే ఆలోచనలో పడ్డారు. అందుకు నాలుగు వనరులను ఎంచుకుని ఆదాయాలను సమకూర్చుకునే పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇంకా యంత్రాంగం కూడా పూర్తిగా మార్పులు జరగలేదు. తాజాగా తహశీలార్ల బదిలీలు జరిగాయి. ఇక రెవెన్యూ పరంగా ఫైళ్లు కదలనున్నాయి.ఇప్పటి వరకూ అధికారులు రాలేదనే భావనతో కొంత నిధానంగా ఉన్నారు. ఇపుడు వేగం పెంచనున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం నేతలు అందరూ అధికారం మారాక కొన్ని మార్పులు చేసే అంశాలపై దృష్టి సారించారు. రేషన్ దుకాణాలకు సంబంధించి డీలర్ల మార్పులు ముందుకొచ్చాయి. వాటికోసం ఎదురు చూస్తున్నారు. ఇవే ఇపుడు ఆదాయాలకు కీలకంగా మారాయి. ఎందుకంటే రేషన్ బియ్యం ఎవరూ తీసుకోవడం లేదు.వాటిని పక్కదారి పట్టించి లక్షలు..కోట్లు సంపాదిస్తున్నారు. ఇపుడు నియోజకవర్గాల్లో రేషన్ బియ్యం సేకరణ ఎవరికో ఒకరికి ఇస్తున్నారు. నెలకు రూ.25 నుంచి రూ.30 లక్షలు డీల్ పెడుతున్నారు. దర్శి నియోజకవర్గంలోని బియ్యం సేకరించి తీసుకున్నందుకు వినుకొండకు చెందిన ఓ వ్యాపారికి నెలకు రూ.25 లక్షలు ఇచ్చేలా నియోజకవర్గ ముఖ్యనేతలు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. నియోజకవర్గం లోని బియ్యం అన్నీ అతనికే పంపాలని నిర్దేశించారు. సేకరణలో కిలోకు ▶ 2లో

'పశు' పథకాలకు బ్రేక్

- ఆగిన శైలేజ్ సరఫరా, టిఎంఆర్ అంతే
- పశు పోషకులకు ఇక్కట్లు



ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలో వ్యవసాయం తర్వాత పాడి రంగానిదే కీలక స్థానం. వ్యవసాయ రైతులకు చేదోడు వాదోడుగా పాడి ఉంది. సాగులో నష్టాలొచ్చినా పాడి ఆదుకుంటోంది. అలాంటి పాడి రైతుకు ఇప్పుడు అవస్థలు తప్పడం లేదు. పాల దిగుబడిని పెంచేందుకు పోషక దాణాలను రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. కొన్నాళ్లు బాగా సరఫరా జరిగింది. ఇప్పుడు సరఫరా నిలిచి పోయింది. పశు సంవర్ధక శాఖ ఆధ్వరంలో నడిచే పలు పథకాలు ఇప్పుడు ఆగిపోయాయి.

జిల్లా వ్యాప్తంగా పశు సంతతి ఇలా..

జిల్లాలో పశు సంతతి ఎక్కువగానే ఉంది. వ్యవసాయం చేసే రైతులు జిల్లాలో లక్షల్లో ఉన్నట్లే పాడి రంగాన్ని ఎంచుకున్న వారు తక్కువేమీ లేరు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ఇప్పటికి కనీసం ఒకటి రెండు అంతకు మించిన సంఖ్యలో పశువులను పోషిస్తున్నారు. తెల్ల పశువులు 56,332, నల్ల పశువులు 6,71,812 ఉన్నాయి. ఇవికాక గొర్రెలు 15,67,122, మేకలు 4,17,589 ఉన్నాయి.

పశు సంవర్ధక పథకాలకు బ్రేక్..

సాధారణ మేత తీసుకోవడం వల్ల పాడి పశువుల్లో అధిక పాల దిగుబడి రావడం లేదని, పోషక పదార్థాలు ఉన్న దాణాను అందించేందుకు చర్యలు చేపట్టారు. అందుకు రకరకాల దాణాలను రాయితీతో అందిస్తూ వచ్చారు. దాణా రకాలను బట్టి రాయితీ ఇచ్చేవారు. పశు సంవర్ధక శాఖ నుంచి రైతులకు అందే పథకాల్లో శైలేజ్, దాణామృతం (టిఎంఆర్), కత్తిరించిన జొన్న సొప్ప (కుట్టి) గడ్డి విత్తనాలు అందజేశారు.

నిలిచిన శైలేజ్ గడ్డి పంపిణీ..

మొక్కజొన్న పంటను పక్వానికి వచ్చి (కంకిపాలెక్కే) సమయంలో మేత కోసం కత్తిరించి పోషక మిశ్రమం కలిపి గాలి చొరబడకుండా ప్యాక్ చేసి సరఫరా చేసేవారు. దీన్నే పాతరగడ్డి అన్ని కూడా అంటారు. దీన్ని పశువులు ఒక్కసారి తినడం అలవాటు చేసుకుంటే ఆపలేవు. అందుకే జిల్లా రైతులు దీనిపై ఆసక్తి కనపరుస్తున్నారు. కిలో రూ. 2 ప్రకారం రైతుకు నాలుగు పశువులు వరకూ 3,600 కిలోలు ఇచ్చేవారు. పశువులకు రోజుకు 15 కిలోలు ప్రకారం రెండు నెలలకు సరిపడిన దాణా ఇచ్చేవారు. జిల్లాలో ఇప్పటి వరకు 15 వేల టన్నులు సరఫరా చేశారు. ఈ మేత సరఫరా ప్రస్తుతం ఆగిపోయింది.

దాణామృతం సరఫరా లేక ఇబ్బందులు..

దాణామృతం దీన్నే టీఎంఆర్ అని కూడా అంటారు. కిలో రూ. 3.50 లెక్కన నాలుగు పశువులున్న రైతుకు 3,600 కిలోలు ఇచ్చేవారు. ఈ దాణా ఇప్పుడు నిలిపివేశారు. దీంతో పశు పోషకులు బయట మార్కెట్‌లో అధిక ధరలకు దాణాను కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జొన్న సొప్ప అందక అవస్థలు

కత్తిరించిన ఎండు జొన్నచొప్పను ▶ 2లో

బాలికపై అత్యాచారం కేసులో

ముగ్గురు అరెస్టు

వివరాలు వెల్లడించిన ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బాలికకు మాయ మాటలు చెప్పి అత్యాచారం చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్‌పి దామోదర్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎస్‌పి వివరాలు వెల్లడించారు. బాలికపై ప్రేమ పేరుతో ఒకరు, డబ్బులు ఆశ చూపి భయపెట్టి మరో ఇద్దరు అత్యాచారం చేశారన్నారు. 8 నెలల తరువాత ఆ బాలిక ఓ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. బాలికను ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి సైదాబాబు శారీరకంగా అనుభవించాడన్నారు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాస రెడ్డి భయపెట్టి, డబ్బులు ఆశ చూపి ఆ బాలికను శారీరకంగా అనుభవించడన్నారు. ఇది చూసిన శ్రీనివాస రెడ్డి బంధువు వెంకట రెడ్డి కూడా బాలికను భయపెట్టి, డబ్బులు ఆశ చూపి శారీరకంగా అనుభవించాడన్నారు. ఈ కేసులో లోతుగా విచారణ జరిపి బాలికపై అత్యాచారం కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. చిన్న పిల్లలపై అకృత్యాలపై కఠిన చట్టాలు, ఫోక్సో వంటి కేసులు పెట్టి దోషులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సమాజంలో జరుగుతున్న ఇలాంటి అకృత్యాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, బాలికలు ఎలాంటి వాటికి భయపడవద్దని, ఎవరి ఆశలకు లొంగవద్దని ఎస్‌పి సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్‌పి ఎం.కిషోర్ బాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు బి.నీలిమ వంశీలత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

యథాతథం..!

(మొదటిపేజీ తరువాయి)

తలా రూపాయ లేదా రెండు రూపాయలు మిగిల్చుకుని అమ్ముకుంటారు. ఈ ప్రక్రియ గత ప్రభుత్వం లోనూ జరిగింది. ఇపుడూ జరగబోతోంది.అన్ని నియోజకవర్గాల్లో ఇదే వత్తిళ్లు ఎమ్మెల్యేలపై పెరుగుతున్నాయి. ఎమ్మెల్యేలు ఎవరికి చెబితే వాళ్లే రేషన్‌బియ్యం సేకరించుకుని ఎగుమతి చేసుకుంటారు. ఇది బహిరంగ ప్రక్రియే. ఇక ఇసుక వ్యవహారం కీలకంగా మారింది. ఇసుక ఉచితం అన్నారు. ప్రస్తుతం నిల్వలను అమ్ముతున్నారు. అయితే ఇసుక టిప్పర్‌కు ఇంతని రేటు పెడుతున్నారు. ముండ్లమూరు మండలం చిలకలేరు నుంచి ఇసుక తరలిస్తే టిప్పర్‌కు రూ.10వేలు పాలక పక్షనేతలకు ఇవ్వాలని నిర్ణయించారనే ప్రచారం సాగుతోంది. కొన్నిచోట్ల ఇసుక, గ్రావెల్ లారీలను పట్టుకుంటున్నారు. కారణం బేరసారాలు సరిగా లేకపోవడమేనంటున్నారు. పాలక పక్షనేతలు చెప్పినట్లు ఇవ్వకపోతే అధికారులకు ఫోన్లు చేసి పట్టిస్తున్నారని సమాచారం. ఇక గ్రావెల్‌కు టిప్పర్‌కు రూ.1000 నుంచి రూ.1500 పాలక పక్షనేతలకు ఇచ్చేలా బేరసారాలు నడుస్తున్నాయి. వైసిపి పాలనలోనూ ఈ తంతు నడిచింది. ఇక మద్యం నుంచి భారీగా ఆదాయం ఉందని గుర్తించిన నేతలు దుకాణాల్లో పాలన మారగానే అప్పటి వరకూ ఉన్న వైసిపి బ్యాచ్‌ను తీసేశారు. దుకాణాల్లో ఇపుడు తెలుగుదేశం నేతలు సూచించిన కుర్రాళ్లను పెట్టి విక్రయాలు చేస్తున్నారు. ఇప్పటికీ పాత విధానమే అమలులో ఉంది. మద్యం దుకాణాల నుంచి రిటైల్‌గా అమ్మకాలు తగ్గుతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో నేతల వ్యూహాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఏకమొత్తంగా మద్యం బాటిళ్లను బయటకు పంపి అక్కడ నుంచి బెల్టు దుకాణాలకు పంపాలనే ఆలోచనలో ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఇదే వ్యవహారం మొదలైంది. బార్లకు పంపి అక్కడా రెట్టింపు ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బెల్టుషాపుకు అదనంగా సీసాకు రూ.20 ధర పెంచి ఇస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారం పూర్తిగా అమలులోకి రాలేదు.ఈ తరహా ఆలోచనలు నియోజకవర్గంలో నడుస్తున్నాయి. మద్యంపై రాష్ట్రప్రభుత్వం తీసుకునే విధానంపై ఆధారపడింది.

'పశు' పథకాలకు బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

కుట్టి అని కూడా పిలుస్తారు. దీన్ని పశువులు బాగా తింటాయి. కిలో రూ. 3 వంతున సరఫరా చేసేవారు. నాలుగు పశువులు ఉన్న రైతుకు 3,600 కిలోల ఇచ్చేవారు. దీని సరఫరా నిలిపివేశారు. దీంతో పశు పోషకులు అవస్థలు పడుతున్నారు.

శైలేజ్ గడ్డిని సరఫరా చేయాలి

దేశావత్ వెంకటేశ్వర్లు నాయక్, రైతు, పిల్లికుంట తాండా

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా అందించే శైలేజ్ గడ్డి సరఫరా నిలిపివేయడంతో ఇబ్బందిగా మారింది. బయట అధిక ధరలు పెట్టి వరిగడ్డి కొనలేని పరిస్థితి నెలకొంది. పాడి పశువులపై ఆధారపడి జీవనం సాగించే పశు పోషకులకు శైలేజ్ గడ్డి సరఫరా లేకపోవడంతో భారంగా మారింది. శైలేజ్ గడ్డిని సరఫరా చేసి ఆదుకోవాలి.

పశు సంవర్ధక శాఖ పథకాలను కొనసాగించాలి

రువ్వల శ్రీను, రైతు, యర్రగొండపాలెం

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శైలేజ్ గడ్డి, దాణామృతం, జొన్న చొప్ప సరఫరా నిలిచిపోవడంతో పశు పోషకులకు ఇబ్బందిగా మారింది. సబ్సిడీపై అందించే వీటన్నింటినీ ప్రభుత్వం నిలిపివేయడంతో ఆ ప్రభావం పాడిపై పడింది. వీటి సరఫరా నిలిచిపోవడం మూలంగా పది లీటర్లు పాలిచ్చే గేదె ఐదు లీటర్లకు మించి ఇవ్వడం లేదు. దీంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో పశు సంవర్ధక శాఖ పథకాలను కొనసాగించాలి.

అంగన్‌వాడీ వర్కర్స్ ప్రమోషన్ ఆర్డర్స్ వెనక్కి తీసుకున్న

అధికారులపై చర్యలు తీసుకోవాలి

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ డిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

స్కీం వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల అంగన్ వాడీలకు ఇచ్చిన ప్రమోషన్లను వెనక్కి తీసుకునే విధానాన్ని ఆపాలన్నారు. సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్కీం వర్కర్లు, పంచాయతీ, మున్సిపల్ కార్మికుల తొలగింపును ఆపాలన్నారు. వారికి ఉపాధి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కుమారి, మున్ని తదితరులు పాల్గొన్నారు.

పాస్ పోర్టు పోయినది

ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, పొదిలి పట్టణంలోని ఎన్. జి.ఓ. కాలనీకి చెందిన షేక్ షాహిద్, తండ్రి ఎస్.ఆర్ పాచ్ఛా అను నేను గత నెల జూలైలో ఇల్లు మారే క్రమంలో నా పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్: ఏ6476119, 16-10-1998, గల ఈ పుస్తకము దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
షేక్ షాహిద్, తండ్రి ఎస్.ఆర్ పాచ్ఛా
ఎన్జీవో కాలనీ పొదిలి.
సెల్ :9666244013.

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 233/2024 in O.S. 234/2011

Epanagandla Nagooramma
........Petitioner/Plaintiff
Vs
Molaka Ramanamma and 3 others
.... Respondents/Defendants

To,
3rd Respondent
K.Krishnam Raju, S/o Raju, aged about 41 years, R/o Pottipalli Road, Near Thaticherla Motu, Komarole Mandal, Prakasam Dt,

పై నెంబరు దావాలో 18-09-2017వ తేదీన పాలించిన Dismissed for default order ను Set a side చేసి దావాను Restoration కొరకు సి.పి.సి. ఆర్డర్ 9 రూల్ 9, పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన 1870 రోజుల ఆలస్యమును మన్నించమని కోరుతూ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం, పిటీషన్‌ను, పిటీషనర్/వాది దాఖలు చేసినందున ఇందు విషయమైన నీకు పలు పర్యాయములు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణం చేత, ఈ పేపరు నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 21-08-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 21-08-2024 — **వి.శ్రీనివాసరావు**
మార్కాపురం — అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440510490.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA NO : 2502/2023
CMA NO/2024

వాన్ పిక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ సీనియర్ మేనేజర్ నిమ్మగడ్డ శరత్ కుమార్
.... పిటిషనరు
వర్సెస్
ఆసోది పద్మావతి వగైరాలు ... రెస్పాండెంట్లు

నోటీసు

To
R8) ఆసోది అంకిరెడ్డి, తండ్రి నాట్ నౌన్,
తెళ్ళ నరసింహం ఇంటి పక్కన, సంపత్ నగర్,
కొత్తపేట, వేటపాలెం(మండలం), ప్రకాశం జిల్లా,
ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కాబడి యుండలేదు కానా శ్రీయుత కోర్టు వారి ఆదేశాల మేరకు తెలియజేయునది ఏమనగా తేది : 14-08-2024 ఉదయం 10:30కి పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోనేది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చుండూరి వెంకట్రావు
మోరుబోయిన కోటయ్య
పసుపులేటి గోపాలరావు
పేర్ల మల్లిఖార్జునరావు
అడ్వకేట్స్ జిల్లా కోర్టు ఎదురు
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ : 9440510269

మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.142/2022

గడ్డిపాటి వేణుగోపాల్ ... వాది
వర్సెస్
నీలం వెంకట రావు ... ప్రతివాది

టు,
నీలం వెంకట రావు
తండ్రి వెంకట సుబ్బయ్య,
R/o ఎదురాళ్ళపాడు గ్రామం,
కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా తేది : 09-08-2024 దిన మీ నోటీసు కొరకు ఉన్నది. కావున పై నెంబర్ దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తేది:09-08-2024 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచొ మీ పరోక్షమును తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువులు మేరకు //

తేది : 03-08-2024.
వాయిదా తేది: 09-08-2024.

ఇట్లు.
వరికూటి నాగరాజు, B.com., B.L.
గజ్జా అనిల్ బాబు, B.sc., LL.B.
ఉప్పు శ్రీ హర్ష చక్రవర్తి, B.A., LL.B.
వాది తరుపున అడ్వొకేట్స్, పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్. 89855 63337,94401 40498.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 234/2024 in O.S. 234/2011

Epanagandla Nagooramma
........Petitioner/Plaintiff
Vs
Molaka Ramanamma and 3 others
..... Respondents/Defendants

To,
3rd Respondent
K.Krishnam Raju, S/o Raju, aged about 41 years, R/o Pottipalli Road, Near Thaticherla Motu, Komarole Mandal, Prakasam Dt.

పై నెంబరు దావాలో 18-09-2017వ తేదీన పాలించిన Dismissed for default order ను Set a side చేసి దావాను Restoration చేయమని కోరుతూ పిటీషనరు/వాది సి.పి.సి. ఆర్డర్ 9 రూల్ 9 ప్రకారం పిటీషన్‌ను దాఖలు చేసినందున ఇందు విషయమైన నీకు పలు పర్యాయములు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణంచేత, ఈ పేపరు నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 21-08-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 21-08-2024 — **వి.శ్రీనివాసరావు**
మార్కాపురం — అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440510490.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి వారి న్యాయస్థానంలో ఒంగోలు వారి ఎదుట ప్రకాశం జిల్లా

DOP NO : 18/2023

Between
మాచవరపు చైతన్య .... పిటిషనర్
వర్సెస్
మేళం జ్ఞాన దీపిక ... రెస్పాండెంట్

To
మేళం జ్ఞాన దీపిక, భర్త మాచవరపు చైతన్య,
D/o మేళం ఆనంద్, వయస్సు 30 సంవత్సరాలు,
హిందూ, R/o ఎన్టీఆర్ నగర్, చీరాల,
ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పై నెంబర్ కేసులో ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా మీకు నోటీసు లు పంపినప్పటికీ మీరు ఏదో రకంగా తిప్పి పంపుచున్నందున న్యాయస్థానం వారి ఉత్తర్వుల ప్రకారం తేదీ : 12-08-2024న వాయిదా అయియున్నది కావున ఆ రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీయుత ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి వారి ఎదుట మీరు హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది లేనియెడల మీ పరోక్షమున వాజ్యం తీర్మానించబడునని తెలుసుకునేది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పిటిషనర్ తరపు అడ్వకేట్స్
ధారా వెంకటేశ్వర వశిష్ట
నూతలపాటి ఇన్నయ్య బాబు
దార్నాసి హరిబాబు
రూం నెంబర్ 4 బి బ్లాక్ కోర్టు కాంప్లెక్స్ ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 201/2023

ఓర్సు లక్ష్మమ్మ మరియు ఇతరులు ..... వాదులు
వర్సెస్
ఓర్సు హనుమాయమ్మ మరియు ఇతరులు
... ప్రతివాదులు

టు,
1వ ప్రతివాది
ఓర్సు హనుమాయమ్మ, భర్త: వెంకట నారాయణ,
వయసు: 37 సం॥, హిందూ, కూలీ,
నివాసం: ముటుకుల గ్రామం,
పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా, వాదులు దావా పరిహారం నిమిత్తం అనగా దావా ప్లెయింట్ షెడ్యూలు ఆస్తులను భాగ పంపకాల కొరకు మీ మీద పై కోర్టులో పై నెంబరు దావాను దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలు పర్యాయములు దావా సమన్లు పంపగా అవి నీకు ముట్టని కారణం చేత, ఈ పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 28-08-2024వ తేదీ వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 28-08-2024
అరవపల్లి శ్రీనివాసరావు
వాదుల తరపు అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 306/2018

పుట్ట అల్లురమ్మ ..వాది
వర్సస్
ది స్పెషల్ కల్లెక్టర్ మరియు నలుగురు ..ప్రతివాది

టు,
5వ ప్రతివాది చిరునామా
చీర్ల రాజేశ్వరి భర్త లేటు వెంకటేశ్వర్లు,
వయస్సు సుమారు 58 సంవత్సరాలు,
గృహిణి, మిరియాల పాలెం సెంటర్,
ఒంగోలు టౌన్ పోస్ట్ మరియు మండల,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 05వ తేదీ ఆగష్టు నెల 2024 సంవత్సరంలో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-08-2024

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

జనరల్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

GWOP 5/2024

Gangireddy Srinivasa Reddy....petitioner
Minor word:
Gangireddy Venkata Akhil Reddy
S/O Srinivasa Reddy age 14 years, Hindu, Student,R/O D.NO 4-1226/A4,L.p Road.DarsiTown,Darsi Nagar Panchayat, Prakasam District.
And
Nill ...Respondent

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు Gwop లొని Minor Word అయిన Gangireddy Venkata Akhil Reddy తాలూకు GWOP లోని ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిలోని 1/2వ బాగమును అతని Welfare నిమిత్తము అనగా Medicel Surgery కొరకు ఆతని తండ్రి అయిన పిటిషనర్ Gangireddy Srinivasa Reddy విక్రయించుటకు పర్మిషన్ కోరుతూ పై నెంబర్ GWOP ని పై కోర్టులో దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో తేదీ 28-08-2024న ఉదయం 10.30 నిమిషాలకి స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరై తెలియజేసుకొనవలసినది లేనియెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడును

షెడ్యూలు

Prakasam district Ongole district Registration, Darsi sub-registration darsi, mandal darshi town panchayat darsi village survey number 374/4 total an extent of AC O1-00 cents in an extent of AC O- 50 cents or 0-202 hectors land bounded by; **East :** land of ambati chilakamma , **south :** land of karna subbamma wife of pedda koti Reddy,**West :** road, **North :** lands of Gangi Reddy Govinda Reddy ,gangi Reddy lohit Kumar Reddy.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 28-08-2024

ఇట్లు
నీలం పద్మలత
అడ్వకేట్, ఒంగోలు
వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం

నిబంధనలకు పాతర

- అనుమతుల్లేకుండా భవన నిర్మాణాలు
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- గిద్దలూరులో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోతోంది. నిబంధనలు పాటించకుండా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. పార్కింగ్ స్థలం, సెల్లార్‌లు ఏర్పాటు చేయకుండానే భవనాలు నిర్మిస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా రోడ్డును కబ్జా చేస్తూ పార్కింగ్‌కు స్థలాన్ని కానీ, సెల్లార్లను వదిలేయకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. అనుమతులు ఒకదానికి తీసుకుంటూ నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారు. ఇంతజరుగుతున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు చెపుతున్నప్పటికీ నగరపంచాయతీ అధికారులలో మాత్రం కదలిక కనిపించడం లేదు.

యూనియన్ బ్యాంకు వద్ద పార్కింగ్ స్థలం లేక నిలిచిన వాహనాలు

పట్టించుకోని అధికారులు

గిద్దలూరు మున్సిపల్ అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో అక్రమ కట్టడాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పట్టణంలో 10 వార్డు సచివాలయాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీప్లస్‌టూకే అనుమతి అని ప్రకటించినా అక్రమార్కులు బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదంతా చూస్తుంటే మున్సిపల్ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కయ్యారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొందరు జీ ప్లస్ టూకు అనుమతి తీసుకొని బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. ఈ విధంగా తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇంకా నిద్ర మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మామూళ్లకు అలవాటు పడే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. తాజాగా పట్టణంలో యూనియన్ బ్యాంకు వీధిలో పార్కింగ్‌కు సరైన స్థలం వదిలేయకుండా కమర్షియల్ భవన నిర్మాణాలు చేపట్టగా అక్కడ పలువురు తమ ద్విచక్ర వాహనాలను రోడ్డు పైనే పార్కింగ్ చేయడంతో ఆ రోడ్డు మొత్తం తీవ్ర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఇటువంటి కట్టడాలపై ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రైలు ఇంజన్ ఎక్కిన బాలుడు

రైలింజన్‌పైకి ఎక్కి బాలుడు హల్‌చల్

బాపట్ల రైల్వే స్టేషన్‌లో ఘటన

ప్రజాశక్తి - బాపట్ల

గూడూరు - విజయవాడ విక్రమ సింహపురి సూపర్ ఫాస్ట్ రైలు విద్యుత్ ఇంజన్‌పైకి ఎక్కి ఓ బాలుడు హల్చల్ చేశాడు. ఈఘటన బాపట్ల రైల్వేస్టేషన్ వద్ద శనివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రైలు సాధారణ బోగీలో ప్రయాణిస్తున్న మతిస్థిమితం లేని ఓ బాలుడు బోగీలో గందరగోళం చేయడంతో తోటి ప్రయాణికులు మందలించారు. దీంతో రైలు ఆగిన వెంటనే దిగాడు. అనంతరం రైలు ఇంజన్‌పైకి ఎక్కాడు. ఈ విషయాన్ని గమనించి ప్రయాణికులు రైలు లోకో పైలట్‌కు సమాచారం అందించారు. దీంతో రైలును బాపట్ల రైల్వే స్టేషన్‌లో నిలిపేశారు. ఇంజన్ సైతం ఆపేసి బాలుడిని కిందకు దించేందుకు ప్రయత్నించారు. దీనికి కొంత సమయం పట్టింది. ప్రయాణికులు, ప్రజలు రైలు ఇంజన్‌పై నుండి కిందకు దిగాలని కేకలు వేస్తున్నప్పటికీ ఆ బాలుడు విద్యుత్ తీగలు పట్టుకునేందుకు పలుమార్లు ప్రయత్నం చేశాడు. చివరకు రైల్వే పోలీసులు చొరవ తీసుకొని రైలింజన్‌పై ఉన్న బాలుడిని కిందకు దించారు. అనంతరం ఆ బాలుడిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రేషన్ షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల కేంద్రమైన పెద్దదోర్నాలలోని 26, 27 నెంబర్ల రేషన్ షాపులపై శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. నిల్వలు సరి చూశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటిలు తిరుపతిరెడ్డి, కిరణ్, వీఆర్వో కాశీశ్వరరెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఆక్రమణలపై సర్వే

ప్రజాశక్తి - ముద్దిపాడు

మల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో వాగు ఆక్రమణలపై అధికారులు సర్వే చేస్తున్నారు. వాగు ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తూ విలేకరులపై ఆక్రమణదారుడు దాడికి ప్రయత్నించిన విషయం సంచలనంగా మారిన నేపథ్యంలో జిల్లా జేసీ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా సర్వేయర్ శ్రీనివాసరావు శనివారం అక్రమ కట్టడాల వద్ద సర్వే నిర్వహించి రోవర్‌లో పాయింట్లు తీసుకున్నారు. దీనికి స్కెచ్ గీసి సోమవారం సమర్పిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మల్లవరం సర్పంచి మాట్లాడుతూ దేవాలయం వద్ద చుక్కల భూమి ఉండని దానిని ఆక్రమించేశారని, అంతేకాకుండా 180 లింకులు ఉన్న వాగును కేవలం 15 లింకులకు పరిమితం చేశారని ఆరోపించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా ఉన్న రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించామని, వాగు ఎంత ఆక్రమణ గురైనది, చుక్కల భూములు ఏమైనా ఆక్రమణలకు గురి అయ్యాయా అన్న అంశంపై పరిశీలించాలని సర్వేయర్లను ఆదేశించారు. అదే కార్యాలయంలో ఫైలు మాయం కావడం పట్ల విచారణ చేయాలని అన్నారు. సర్వేలో ఆర్ఐ అనూష, ఎమ్మెస్ అంజనీ దేవి, విఆర్‌ఏ దీపక్, ప్రవీణ్, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సీనియర్ పాత్రికేయుడు రామకృష్ణకు సతీవియోగం

ప్రజాశక్తి-ఒంగోలు

సీనియర్ పాత్రికేయుడు రావినూతల రామకృష్ణ సతీమణి శకుంతల శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియలు పమిడిపాడులో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతికి పలువురు పాత్రికేయులు సంతాపం తెలిపారు.

కేసుల పరిష్కారానికి సహకరించాలి

రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - రేపల్లె

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

సివిల్, క్రిమినల్, ఇతర రాజీ పడదగిన కేసులు సత్వర పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు సహకరించాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ టి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రేపల్లె న్యాయస్థానంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం జరిగి వారికి అప్పటికప్పుడే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రేపల్లె పట్టణ, మండల స్థాయిలో రేపల్లె పోలీస్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతోనూ, బ్యాంకు, మున్సిపల్, రెవిన్యూ, బిఎస్ఎన్ఎల్ అధికారులతోనూ శనివారం సాయంత్రం న్యాయమూర్తులు సమావేశం నిర్వహించి జాతీయ లోక్ అదాలత్ విజయవంతమయ్యే విధంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రేపల్లె అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఇంచార్జ్ న్యాయమూర్తి బి.రూపశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.గోపాలరావు, ఉపాధ్యక్షుడు భూషణం, కార్యదర్శి గిరిధర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కుమార్తెను వేధించొద్దని మందలించినందుకు..

తండ్రిపై కత్తితో యువకుల దాడి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

గాయపడిన సత్యనారాయణ

తన కుమార్తెను ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడిని పద్ధతి మార్చుకోవాలంటూ మందలించిన తండ్రిపై కత్తితో నలుగురు యువకులు దాడి చేసిన ఘటన శుక్రవారం సాయంత్రం పట్టణంలో కలకలం రేపింది. అందిన వివరాల ప్రకారం.. స్థానిక నెహ్రూ బజార్లో సిమ్ కార్డు డిస్ట్రిబ్యూటర్ పనిచేస్తున్న నాలి సత్యనారాయణకు ఒక కుమార్తె ఒక కుమారుడు సంతానం. కుమారుడు ఇంటర్మీడి యట్ రెండో సంవత్సరం చదువుతుండగా కుమార్తె ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో ప్రతిరోజూ కళాశాలకు వెళు తున్న తన కుమార్తెను ఒక యువకుడు వేధిస్తుండటంతో విసిగి వేసారిన విద్యార్థిని తండ్రి నాలి సత్యనారాయణ ఎదుట కన్నీటి పర్యంతమయ్యింది. నాలి సత్యనారాయణ శుక్రవారం ఉదయం సదరు యువకుడిని పిలిచి పద్ధతి మార్చుకోవాలంటూ మందలించాడు. దీంతో సదరు యువకుడు తన స్నేహితులతో శుక్రవారం సాయంత్రం నాలి సత్యనారాయణ షాపు వద్దకు వచ్చి నిన్ను అంతమొందిస్తాం.. అంటూ హెచ్చరించి ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. అంతటితో ఆగకుండా సాయంత్రం తన స్నేహితులతో షాపు వద్దకు వెళ్లి గొడవకు దిగి అప్పటికే పథకం ప్రకారం తమతో తెచ్చుకున్న కత్తితో సత్యనారాయణపై దాడికి దిగారు. పెద్ద పెద్ద శబ్దాలు వస్తుండటంతో స్థానికులు షాపులోకి వెళ్లి చూడగా సత్యనారాయణ తలకు తీవ్ర రక్తస్రావం అవుతూ కింద పడిపోయాడు. స్థానికుల రాకను గమనించిన యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. క్షతగాత్రుడైన సత్యనారాయణను హుటాహుటిన ఆటోలో మార్కాపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఘటన గురించి సమాచారం అందుకున్న మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మునాఫ్ ఆస్పత్రికి చేరుకొని బాధితుడి నుండి వివరాలు సేకరించారు. సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మునాఫ్ తెలిపారు.

కేజీబీవీ ప్రత్యేక అధికారి, ఎఎన్ఎంపై వేటు

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం మండలం పాదర్తి కేజీబీవీలో గత మూడు రోజుల క్రితం జరిగిన ఇంటర్ బాలిక ప్రసవంపై జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర చర్యలు తీసుకున్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి అరుణ కుమారి, ఎఎన్ఎం జె.సత్యవతిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే స్టాఫ్ మొత్తానికి షోకాజు నోటీసులు ఇస్తున్నట్లు సమాచారం.

వెంకట నరేంద్రబాబు మృతదేహం

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-పొదిలి

పట్టణంలోని పిఎన్ఆర్ కాలనీ బెస్తపాలెంలో ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో శనివారం మృతి చెందాడు. పిఎన్ఆర్ కాలనీకి చెందిన చల్లా వెంకట నరేంద్రబాబు(40) ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని ఎస్ఐ కోటయ్య తెలిపారు. సిఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మృతదేహాన్ని పరిశీలించి అనుమానాస్పద కేసుగా నమోదు చేసినట్లు ఆయన వివరించారు. వైద్యుల పంచనామా నివేదిక అనంతరం కేసు దర్యాప్తు చేస్తామని తెలిపారు.

వయనాడ్ వరదలు జాతీయ విపత్తుగా గుర్తించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి - అద్దంకి

మానవతా దృక్పథంతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధిత ప్రజల కోసం ప్రజలు విరాళాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. కేరళలో మితిమీరిన భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి గ్రామాలు కొట్టుకుపోయిన ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్రం ఆదుకోవాలని కోరారు. వరద ప్రభావిత ప్రజల కోసం మన వంతు సహాయ, సహకారాలు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి విరాళాల సేకరణలో రూ.8375 నగదు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, కె రఘుచంద్, పొనకా రామాంజనేయులు, పి తిరుపతిరెడ్డి, సింగరకొండపాలెం సిపిఎం కార్యకర్తలు నాగేశ్వరరావు, హనుమంతరావు పాల్గొన్నారు.

బాపట్ల : కేరళ వరద బాధితులను ఆదుకునేందుకు సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్ మాట్లాడారు. కేరళను ఆదుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. సిఐటియు నాయకులు మున్నంగి కుమార్, జంగం శామ్యూల్, కెవిపిఎస్ నాయకులు నాగేశ్వరావు, ఐద్వా సుభాషిని, ఎస్ఎఫ్ఐ నాయకులు భాను, నితిన్ పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం కార్యదర్శి గంగయ్య

భట్టిప్రోలులో విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

బాపట్లలో విరాళాలు సేకరిస్తున్న సిఐటియు కార్యకర్తలు

చీరాలలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

భట్టిప్రోలు : కేరళ వాయినాడ్ ఘటనలో సర్వం కోల్పోయిన బాధితులకు సహాయార్థం సిఐటియు ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మురుగుడు సత్యనారాయణ మాట్లాడారు. మానవత దృక్పథంతో అక్కడి ప్రజలను ఆదుకునేందుకు మన వంతు సహాయం అందించాలని కోరారు. జి నాగరాజు, పి మనోజ్, బట్టు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీరాల : కేరళ వయానాడ్ వరద బాధితుల సహాయార్థం సిపిఎం నాయకులు పట్టణంలో శనివారం విరాళాలు సేకరించారు. స్థానిక గోపాల కృష్ణయ్య పార్క్, గడియార స్థంభం సెంటర్, గర్ల్స్ హై స్కూల్ మీదుగా ఎంజిసి మార్కెట్ రహదారిలో విరాళాలు సేకరించారు. బాధితుల సహాయం కోసం రూ.11332 ప్రజలు విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, ఎం వసంతరావు, పి కొండయ్య, బి సుబ్బారావు, ఎం సత్యమూర్తి, సత్తివేలు, శివనాడియన్, ఐవి ప్రసాద్, సురేష్, వెంకటేశ్వర్లు, శేషయ్య పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - చీరాల

ఉపాధ్యాయుల సమస్యలపై అహర్నిశలు పోరాటాలు చేస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా యుటిఎఫ్ పనిచేస్తుందని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బండి బిక్షాలుబాబు అన్నారు. పట్టణంలో వెలుగొండరెడ్డి అధ్యక్షతన యుటిఎఫ్ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌ను శనివారం నిర్వహించారు. పట్టణంలోని అన్ని మునిసిపల్ ఎయిడెడ్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఐక్యంగా పోరాటాలు చేస్తున్న యుటిఎఫ్‌ను ఉపాధ్యాయులు అందరూ బలపర్చాలని కోరారు. భవిష్యత్తు కార్య చరణతో ముందుకు సాగేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, కొమ్మూరి వీరాంజినేయులు, సీతారామరాజు, పాలేటి సురేష్, బి పిచ్చియ్య, వై గాంధీ, రాజేష్, షేక్ జానీభాషా పాల్గొన్నారు.

భీమనాదం అంజిరెడ్డి విగ్రహానికి హనిమిరెడ్డి నివాళి

అంజిరెడ్డి మృతి తీరనిలోటు

ప్రజాశక్తి - పంగులూరు

వైసీపీ నాయకుడు భీమనాదం అంజిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని, ఆయన లేని లోటును తీర్చేందుకు తాను కృషి చేస్తానని వైసిపి ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. కొండమూరుకు చెందిన వైసిపి నాయకులు, వైసీపీ రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి బంధువు భీమనాదం అంజిరెడ్డి దశదినకర్మ శనివారం కొండమూరులో నిర్వహించారు. కార్యక్రమానికి వైసీపీ ఇన్చార్జి హనిమిరెడ్డితో పాటు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, మాజీ శాసన సభ్యుడు బాచిన చెంచు గరటయ్య హాజరయ్యారు. గ్రామంలో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్, భీమనాదం అంజిరెడ్డి విగ్రహాలను హనిమిరెడ్డి ప్రారంభించారు. అనంతరం అంజిరెడ్డి భార్య సీతాదేవి, కుమారుడు సుబ్బారెడ్డి, కుమార్తె పద్మను పలకరించారు. అంజిరెడ్డి మృతి తనను కలచి వేసిందని అన్నారు. ఆయన కుటుంబానికి, కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, మాజీ ఎంసీ చైర్మన్ పులికం కోటిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధికార ప్రతినిధి శంకరరెడ్డి, మాజీ ఎంపీపీ జంపాని రవిబాబు, వైసీపీ రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, బిసి సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కరరాజు, వైసీపీ యూత్ అధ్యక్షులు మోరబోయిన ఆంజనేయులు, పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు లోకిరెడ్డి కృష్ణారెడ్డి, జంపని రాజా, ఆనందరావు పాల్గొన్నారు.

5న విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి - అద్దంకి

బల్లికురువ మండలంలో నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కొరకు ధరకాస్తు చేసుకున్న రైతుల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 5న సోమవారం ఉదయం 10 నుండి 2వరకు బల్లికురువ విద్యుత్ కార్యాలయం నందు అదాలత్ నిర్వహించనున్నట్లు మార్టూరు అధికారి ఎం సురేంద్రబాబు తెలిపారు. అద్దంకి డిఇ నల్లూరి మస్తాన్‌రావు హాజరవుతారని తెలిపారు. నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కొరకు దరకాస్తు చేసుకున్న వాళ్లు, డిడిలు కట్టినవారు తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టడమే లక్ష్యం

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో విద్యుత్ రంగం సర్వ నాశనమైందని, దానిని గాడిలో పెట్టి ప్రజానీకానికి నాణ్యమైన విద్యుత్తు అందించటమే ప్రభుత్వ ధ్యేయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరంలోని తెలుగుదేశం కార్యాలయంలో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి పరిస్థితి ఆశాజనకంగా ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటితో నిండిపోయి నాగార్జునసాగర్‌కు నీళ్లు వస్తున్నాయని అన్నారు. మరో నాలుగైదు రోజుల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కూడా పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందని చెప్పారు. అందువలన ఈ ఏడాది వ్యవసాయం ఆశాజనకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి తామంతా శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించామని చెప్పారు. 7 టర్బైన్‌లు, 780మెగావాట్ల సామర్థ్యం గలదని, ఇది కూడా పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్తు ఉత్పత్తి కూడా ఆసక్తిగా ఉందని తెలిపారు. నాణ్యమైన విద్యుత్తు తయారు చేస్తున్నామని చెప్పారు. నీళు బాగా వస్తున్నాయి కాబట్టి విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా ఉంటుందని అన్నారు. తాము గురువారం వెళ్లే సమయానికి 98 మిలియన్ వాట్స్ విద్యుత్ ఉత్పత్తి అయిందని తెలిపారు. శుక్ర, శనివారాల్లో భారీ స్థాయిలో ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో విద్యుత్ ఉత్పత్తి బాగా జరుగుతుందని చెప్పారు. గ్రత ప్రభుత్వం లోపభూయిష్ట విధానాలు, నాసిరకం పనులు చేసి విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఈ వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారీగా కరెంట్ చార్జీలు పెరగటం, బయట నుంచి విపరీతంగా కరెంటు కొనుగోలు చేయటం వలన ప్రజలపై విపరీతమైన భారం పడిందని అన్నారు. తమ ప్రభుత్వం అలాంటి విధానాలు చేపట్టబోదని బరోసా ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే పనిచేస్తామని చెప్పారు. దేశంలో విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు ఒక్కరేనని అన్నారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం ఒక మీటింగ్ ఏర్పాటు చేశారని, సోలార్ పంప్ సెట్లు, సోలార్ సబ్ స్టేషన్ లలాగ కట్టి సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి సబ్ స్టేషన్‌లకు ఇవ్వాలనేది నిర్ణయం చేశామని చెప్పారు. ఇట్లాంటి కార్యక్రమాల ద్వారా రైతులకు 9గంటలు నాణ్యమైన విద్యుత్తు అవసరమైన సమయంలో అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అంతకు ముందు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు, నాయకు లను కలిసి మాట్లాడారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చింతల సహదేవుడు, మాజీ జెడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, నార్నె శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, గరివిడి జగన్మోహనరావు, బయట మంజులూరు మాజీ సర్పంచ్ శివరాజు, అచ్చిరాజు, శ్రీనివాసరాజు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, వలపర్ల సుబ్బారావు, బోరెడ్డి ఓబులురెడ్డి, రేణింగవరం మాజీ సర్పంచి అమర్తపూడి ఏసోబు, ఎల్లాల నాగిరెడ్డి, అలవలపాడు సర్పంచ్ జకరయ్య, గొట్టిపాటి కాజాస్వామి, గుర్రం ఆదిశేకర్, తాటి చిన్న సుబ్బారావు, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

సద్వినియోగం చేసుకోవాలన్న ఎంఎల్ఎ ఏలూరి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఏలూరి సాంబశివరావు

స్థానిక జెడ్పి హైస్కూల్లో ఆదివారం నిర్వహించనున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు కోరారు. ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో బిపి, షుగర్, రక్త పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. కంటి వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - అద్దంకి

పిల్లిమెట్ల వెన్నెల

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థిని పిల్లిమెట్ల వెన్నెల ఒంగోలు ట్రిబుల్ ఐటీలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు విద్యార్థిని తండ్రి 108 డాక్టర్ హరిబాబు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పిల్లిమెట్ల వెన్నెల తిమ్మాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీ సీట్ సాధించినట్లు చెప్పారు. ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థినిని అభినందించారు. 9న ఇడుపుల పాయలో జరిగే కౌన్సిలింగుకు వెళ్తున్నట్లు తెలిపారు.

విశ్వనాథన్‌ను సత్కరిస్తున్న కొండయ్య

విఎంఆర్‌డిఎ కమిషనర్‌కు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఎ) కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కెఎస్ విశ్వనాథన్‌ను శాసన సభ్యులు కొండయ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. విశాఖ నగరంతోపాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని కోరారు. ఆయనను శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

మార్కా'పుర' పీఠంపై
వైసిపిలో ముదిరిన వివాదం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కా'పుర' పీఠంపై వైసిపిలో వివాదం రోజు రోజుకూ ముదురుతోంది. చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ ఏకపక్ష ధోరణితో స్వపక్ష కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశాలకు దూరమవుతున్నారు. ఆ పార్టీ నాయకత్వం కూడా పట్టించుకోకపోవడంతో వివాదం ఎటువైపు దారితీస్తుందోనని చర్చ సాగుతోంది.

మార్కాపురం మున్సిపాలిటీలో చైర్మన్ పీఠంపై చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణను కొనసాగిస్తారా.... ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం డాక్టర్ చెప్పల్లి కనకదుర్గకు అవకాశం కల్పిస్తారా... అనే విషయంపై చర్చ జరుగుతోంది. గత మున్సిపల్ ఎన్నికల్లో మూడేళ్లు చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మరో రెండేళ్లు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కొనసాగేలా అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి వద్ద పంచాయతీ కుదిరింది. ఎన్నికల వ్యయం కూడా వారిద్దరే భరించారు. అనుకున్న సమయం దగ్గర పడుతుండటంతో చైర్మన్ పదవి చర్చకు తెరలేపింది. చైర్మన్‌గా చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ స్వపక్ష కౌన్సిలర్లను పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి కౌన్సిల్ సమావేశానికి కోరం కాక... కౌన్సిలర్లకు ఫోన్‌లు చేసుకుని మొన్నటి వరకూ నెట్టుకు వచ్చారు. ఈ పాటికే పలుమార్లు చైర్మన్ చిర్లంచెర్ల వ్యవహారశైలి కౌన్సిలర్లకు నచ్చక ఆ పార్టీ పెద్దల వద్ద పంచాయతీలు పెట్టారు. పార్టీ కోసం

మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల

డాక్టర్ కనకదుర్గ

అందరూ సర్దుకుపోవాలని, అప్పటికి చైర్మన్ చిర్లంచెర్ల అందరినీ కలుపుకుపోవాలని వారు సూచించారు. చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ తన పద్ధతి మార్చుకోలేదని వైసిపి కౌన్సిలర్లు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. చైర్మన్‌గా చిర్లంచెర్ల కొనసాగుతే తాము కౌన్సిల్ సమావేశాలకు వెళ్లబోమని హెచ్చరిస్తున్నారు. అదే విధంగా గత నెల 31న జరగాల్సిన కౌన్సిల్ సమావేశానికి మూకుమ్మడిగా గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా పడింది.

మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఇటీవల జరుగుతున్న ప్రచారం అవాస్తవమని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ తాజాగా శనివారం సోషల్ మీడియా వేదికగా చెప్పారు. ఐదేళ్లూ తానే అంటూ వాట్సప్ గ్రూపుల్లోనూ సమాచారం పంపారు.

దీనికి ప్రతిగా 4వ వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్న డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఘాటుగా స్పందించారు. చైర్మన్ పీఠం కుదిరిన ఒప్పందం నిజం కాదా అని ప్రశ్నించారు. ఒక మెసేజ్ చేయడం వల్ల నిజం అబద్ధం కాదన్నారు. పార్టీ పరువు ఎవరు తీశారో అందరికీ తెలుసునన్నారు. తప్పుడు ప్రచారం చేయాల్సిన అవసరం ఎవరికీ లేదన్నారు. మీడియాలో వస్తున్న కథనాలు వందంతులు కావని... వాస్తవాలేనని డాక్టర్ కనకదుర్గ చెప్పారు. అప్పట్లో జరిగిన ఒప్పందాలు పార్టీ పెద్దలందరికీ తెలుసునన్నారు. మొన్నటి కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు కట్టకట్టుకుని ఎందుకు రాలేదో చైర్మన్ బాలమురళీక్రిష్ణ తెలుసుకుంటే మంచిదన్నారు. నాయకుడంటే మాటపై నిలబడాలన్నారు. అవసరాల కోసం పూటకో మాట మార్చడం సరికాదన్నారు. పార్టీ పెద్దలు ఇచ్చిన మాటపై నిలబడితే ఇద్దరికీ గౌరం ఉంటుందని స్పందించారు డాక్టర్ కనకదుర్గ. త్వరలో పార్టీ పెద్దల వద్ద మున్సిపల్ పీఠంపై చర్చ పెట్టేందుకు డాక్టర్ కనకదుర్గ సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది.

కొనకనమిట్లలో తాగునీటి కష్టాలు

- మరమ్మతులకు గురైన మోటారు
- 20 రోజులుగా నిలిచిన నీటి సరఫరా
- పట్టించుకోని అధికారులు
- ప్రజలకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల కేంద్రమైన కొనకనమిట్లలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసే మోటర్ మరమ్మతులకు గురైంది. దీంతో ఓవర్ హెడ్ ట్యాంకు అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. మోటారు మరమ్మతులకు గురై 20 రోజులు దాటింది. డీప్ బోర్ ద్వారా సంపును నింపి అక్కడ నుంచి పైపు లైన్‌ను ఓవర్ హెడ్ ట్యాంకును నింపాల్సి ఉంది. ట్యాంక్ కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మోటారు మరమ్మతులకు గురికావడంతో సంపులో నిల్వ ఉన్న రెండు లక్షల లీటర్ల తాగునీరుకు పాచి పట్టింది. తాగేందుకు పనికి రాకుండా పోయింది. తాగునీరు కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ఉన్న వనరులను ఉపయోగించటంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామంలో సుమారు 4 వేలకు పైగా జనాభా ఉన్నారు. రోజూ 16 ట్యాంకుల నీరు రోజు సరఫరా చేస్తున్న సరిపోవటం లేదు.ఇప్పటికైనా మోటారుకు మరమ్మతులు చేపట్టి కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేసి తాగునీటి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులకుగురైన మోటారు

సేవల కోసం ఎదురు చూపులు

- ప్రభుత్వ కార్యాలయాలల్లో అందని సేవలు
- ప్రజలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

నూతన ప్రభుత్వం ఏర్పాటై 50 రోజులు కావస్తున్నా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి సేవలు అందడం లేదని మండల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. గత మూడు నెలలుగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకూ ప్రజలకు అవసరమైన ఎలాంటి సేవలు అధికారుల ద్వారా అందడం లేదు. దీంతో సామాన్య ప్రజలు, విద్యార్థులు, రైతులు వివిధ రకాల పనుల కోసం కార్యాలయానికి వచ్చేవారు అక్కడ పనులు కాక నిరాశతో వెనుదిరిగి వెళుతున్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో బ్యాంకుల ద్వారా రుణాలను పొందేందుకు అవసరమైన అడంగల్, 1బి రికార్డుల సవరణ, చేర్పులు, మార్పులు, నూతనంగా భూములు కొనుగోలు చేసిన వారు భూ రికార్డుల్లో చేరిక లాంటి పనుల కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. తాము ఎన్నికల విధుల్లో భాగంగా వచ్చామని, తమకు ఎలాంటి పనులు అప్పగించలేదని అధికారులు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. విద్యార్థులు తమ ఉన్నత చదువుల కోసం అవసరమైన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాలనను ప్రారంభించి ప్రభుత్వ సేవలను అందించాలని ప్రజలు పేర్కొంటున్నారు.

కులధ్రువీకరణ పత్రం రావడం లేదు

తుమ్మల సాహెబ్, పుల్లలచెరువు

టెన్త్ క్లాస్ పాస్ అయిన పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రం కోసం కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగాం. సచివాలయం, రెవెన్యూ కార్యాలయంలో పని కావట్లేదు. అధికారులు స్పందించి పిల్లల చదువును దృష్టి ఉంచుకొని కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి.

1బి రావడం లేదు

మేడికొండ పెద్ద కష్ణమ్మ నాయుడు, పుల్లలచెరువు

1బి, అడంగల్ మీ సేవలో రాలేదు. కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను. వర్షం పడితే పైరుకి డబ్బులు అవసరం అని బ్యాంకు చుట్టూ తిరిగితే 1బి కావాలని వారు చెబుతున్నారు. దీంతో ఏమిచేయాలలో అర్థం కావటము లేదు. ఉన్నతాధికారులు స్పందించి అన్ని పత్రాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి.

శ్రీరామ్ హాస్పిటల్ కు ఎన్ఎబిహెచ్ అక్రిడిటేషన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రోగులకు అందించే సేవలలో భద్రత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఎన్‌బబిహెచ్ అక్రిడిటేషన్ లభించింది. భారత జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ (క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా) నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్(ఎన్ఎబిహెచ్) అక్రిడిటేషన్ లభించటంతో రోగులకు మరింత మెరుగైన, కచ్చితమైన, మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి వీలవుతుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో హాస్పిటల్స్ కు ప్రామాణికంగా పరిగణించే ఎన్ఎబిహెచ్ అక్రిడిటేషన్ సాధించిన శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ శాంత కుమారిని పలువురు వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.

పశుక్షేత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఒంగోలు జాతి పశువులను అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టరు తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

ప్రపంచంలోనే ఒంగోలు జాతిగిత్తకు మంచి ప్రాముఖ్యత ఉందని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం మండలంలోని చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఒంగోలు జాతి పశుసంపదను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం పశుక్షేత్రంలోని ఆవులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశక్షేత్రం డాక్టర్లు విజయ్ కుమార్ రెడ్డి, డి.కృపారావు సిబ్బంది పాల్గొన్నారు. నాగులుప్పలపాడు మండలం మద్దిరాల పాడులో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉద్యాన పంటలను పరిశీలించారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని తిరుమల గిరి కాలనీలో యాస్పిరేషన్ బ్లాక్ పోగ్రాంలో భాగంగా శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ గిరిజనులు చైతన్యవంతులు కావాలన్నారు. అనంతరం వెంకటాద్రిపాలెం, పాలుట్ల వైద్యాధికారులు డాక్టర్ కోటా నాయక్, డాక్టర్ సయ్యద్ నాయబ్ రసూల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు నాయక్, ఏరియా వైద్యశాల వైద్యులు డాక్టర్ మనోజ్ ఖన్నా ఆధ్వర్యంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎం. పద్మావతి, తహశీల్దారు ఉప్పలపాటి విజయ భాస్కర్, ఎంపిడిఓ వైవి. నాగేశ్వర ప్రసాద్, సిడిపిఓ పద్మావతి, సార్డ్స్, ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినులకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. తిరుమలాదేవి టెస్ట్, నోటు పుస్తకాలు శనివారం పంపిణీ చేశారు.

చర్చావేదికపై హై డ్రామా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తెలుగుదేశం, వైసిపి నాయకుల మాటల యుద్ధాలతో శనివారం హైడ్రామా నడిచింది. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా కోడిపందాలు, పేకాట వంటి జూదాలు ఆడిస్తూ అక్రమ సంపాదన చేస్తున్నాడని వైసిపి ఇన్చార్జి వరికుటి అశోక్ బాబు చేసిన ఆరోపణలతో సాయిబాబా నిరూపించాలని డిమాండ్ చేశారు. ఈనెల 3న శనివారం స్థానిక రథం సెంటర్లో తనపై అవినీతిని నిరూపించేందుకు తానే స్వయంగా చర్చ వేదిక సిద్ధం చేస్తానని, తన అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరారు. దీంతో అశోక్ బాబు కూడా నీవు చేసిన అవినీతి అక్రమాలు నిరూపించేందుకు సాక్ష్యాలతో సిద్ధంగా ఉన్నానని, నీవు ఏర్పాటు చేసే చర్చా వేదికకు తాను వచ్చి అక్రమాలు నిరూపిస్తానని ప్రకటించారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య పత్రిక ముఖంగా వాదోప వాదాలు నెలకొన్నాయి. దీంతో రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ భట్టిప్రోలుకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. శనివారం ఎలాంటి చర్చా వేదిక ఏర్పాటు చేయటానికి వీలులేదని, 30యాక్టు అమలులో ఉందని ప్రకటించారు. వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి 9మంది ఎస్ఐలు, మరో 30మందికిపైగా పోలీస్ సిబ్బంది భట్టిప్రోలుకు తరలించారు. 30యాక్టు అమల్లో ఉన్నందున సాయిబాబా బయటకు రావడానికి వీలులేదని గృహనిర్బంధం చేశారు. సాయిబాబా ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ఉండగా పోలీసులు అక్కడకు చేరుకొని ఇంటిలో నిర్బంధించి ఇంటికి తీసుకు వెళ్లేందుకు

సాయిబాబాను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రయత్నించగా సాయిబాబా నిరాకరించారు. ఆయనను బలవంతంగా జీపులో ఎక్కించి ఇంటికి తరలించారు. సాయంత్రం 4గంటల వరకు గృహ నిర్బంధంలో ఉన్న సాయిబాబా తనను కార్యాలయానికి వెళ్లేందుకు సిద్ధపడగా పోలీసులు అడ్డుకున్నారు. ఇంటి నుండి బయటకి రావడానికి వీలులేదని పోలీసులు చుట్టుముట్టారు. సాయిబాబాతో పాటు మరి కొంత మంది టీడీపీ నాయకులు అక్కడకు చేరుకొని తాము ఎలాంటి చర్చలు, గొడవలు, అల్లర్లు చేపట్టబోమని, కార్యాలయంలోకి వెళ్లి కూర్చునేందుకు అనుమతి ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో సుమారు అరగంటకుపైగా పోలీసులు, టిడిపి నాయకులు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎట్టకేలకు పోలీసులు టిడిపి కార్యాలయానికి వెళ్లడానికి అనుమతించడంతో అక్కడకు చేరు కోగా పోలీసులు కూడా కార్యాలయం వద్దనే పికెట్ ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో నివాసం ఉంటున్న అశోక్ బాబును కూడా పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

నిర్లక్ష్యంతో పంట పొలాలు ముంపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత ఏడాది సాగునీరు సక్రమంగా అందకపోవటంతో రైతులు పంట పొలాలకు నీటి తడులు పెట్టుకునేందుకు ఏర్పాటు చేసుకున్న తూము ప్రస్తుతం ముంపుకు గురయ్యే పరిస్థితి వచ్చింది. భట్టిప్రోలులోని వేమవరం న్యూ ఛానల్ ద్వారా విడుదలయ్యే సాగునీరు పరశపాడు కాలువ ద్వారా పంట పొలాలకు వెళుతుంది. ఈ కాలువ ద్వారా పరిసపాడుతో పాటు కారుమూరు, వేజెండ్ల వారిలంక, తదితర గ్రామాల పంట పొలాలకు సాగునీరు అందిస్తుంది. ఈ కాలువకు భట్టిప్రోలు సమీపంలో రైతులు గతేడాది అధికారుల అనుమతి లేకుండా తూమును ఏర్పాటు చేసుకొని నీటిని వాడుకున్నారు. అయితే ఆ తూము విడుదలైన సాగునీటి ఉధృతికి కొట్టుకుపోయి ఇరువైపులా గండి ఏర్పడింది. ఈ గంటి ద్వారా సమీపంలోని పంట పొలాలకు నీరు వెళ్లి ముంపుకు గురిచేసింది. దీంతో ఇరువైపులా ఉన్న రైతులు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించటంతో ఎఈ రవిబాబు, లష్కర్ వెంకటేశ్వరరావు హుటా హుటిన గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఈ గండికి ఇసుక గోతాలతో అడ్డుకట్ట ఏర్పాటు చేసుకోవాలని సమీప

కాలువకు గండిపడి పొలాలను నష్టం చేస్తున్న నీళ్లు

రైతులకు సూచించారు. అవసరమైతే నీటిపారుదల శాఖ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఖాళీ గోతాలు కూడా అప్పగిస్తామని అన్నారు. రైతులు ఎక్కడపడితే అక్కడ కాలువలకు గండి కొట్టటాలు, అక్రమ తూములు ఏర్పాటు చేసుకోవడం చేయరాదని, అది చట్టరీత్యా నేరమని అన్నారు. నీటి లభ్యత బట్టి అధికారులకు సమాచారం ఇస్తే దగ్గరుండి నీరు అందని పొలాలకు అందే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇలాంటి అక్రమ తూముల దుశ్చర్యలకు పాల్పడరాదని సూచించారు.

తల్లి పాలతో బిడ్డకు ఆరోగ్యం

ప్రజాశక్తి - చీరాల

తల్లిపాలతో బిడ్డలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని, తల్లిపాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అంగన్‌వాడీ సూపర్వైజర్ విపి గ్లోరీ తబిత అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా పేరాల ఆనందపేటలోని అంగన్‌వాడి కేంద్రం పరిధిలో గర్భవతులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ విపి గ్లోరీ తబిత మాట్లాడుతూ తల్లి పాల విశిష్టత గురించి తెలిపారు. పిల్లలు, తల్లుల ఆరోగ్యాన్ని పాలు ఇచ్చే తల్లులందరికీ మద్దతు ప్రకటించే నిమిత్తం కుటుంబ సభ్యులను ప్రోత్సహించడం కోసమే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యతపై నినాదాలు చేశారు. కాన్పు అయిన గంటలోపు ముర్రుపాలు బిడ్డకి పడితే ఏ విధమైన వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందో వివరించారు. ఆరు నెల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారాన్ని మొదలు పెట్టాలని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ ఎఎన్ఎం లిల్లీ గ్రేస్, అంగన్‌వాడీ టీచర్స్ రేఖ ఎలిజిబెత్, సులోచన, లత, సంధ్య, అనిత, ఉమా పాల్గొన్నారు.

వేటపాలెం : తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం ముర్రుపాలు తాగించాలని అంగన్‌వాడీ కార్యకర్త బ్యూలా తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని చెప్పారు. దేశాయిపేట పంచాయితీ బుర్రయ్య కాలనీ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు ఎఎన్ఎం కె సునీత, ఎంఎల్‌హెచ్ పిఆర్ ఎంగేల్, ఆశా వర్కర్ ప్రమీల, అంగన్‌వాడీ హెల్పర్ టి నిర్మల పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వేటపాలెంలో తల్లిపాల వారోత్సవాల ప్రతిజ్ఞ

ఫ్యామిలీడే వేడుకలకు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

శ్రీ చైతన్యలో 'ఫ్యామిలీడే' వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రీ ప్రైమరీ విభాగంలో 'ఫ్యామిలీడే' వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి, కుటుంబంలో వుండే సంబంధాలు, బంధుత్వాలు గురించి విద్యార్థులకు తెలియచేశారు. ప్రస్తుత ప్రపంచంలో ప్రతివ్యక్తి జీవితంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సమ ప్రధానమైన పాత్ర పోషిస్తారని చెప్పారు. కుటుంబంలోని ప్రతివ్యక్తిని గౌరవించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎ రవి, డీన్ శ్రీనివాసరావు, ప్రీ ప్రైమరీ విభాగాధిపతి లక్ష్మి సత్యవతి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న ఘంటా అనిల్ కుమార్

నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

పేదల అవసరాలకు సాయం అందించడంలో నిజమైన ఆనందం ఉంటుందని పద్య భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ అన్నారు. కొత్తపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న 20యానాది కుటుంబాలకు నిత్యవసర సరుకులను ట్రస్టు ద్వారా శనివారం పంపిణీ చేశారు. విదేశాల్లో కంపెనీ నిర్వహిస్తున్న విలియం జాన్స్ జన్మదినం సందర్భంగా ప్రతి కుటుంబానికి కందిపప్పు, బియ్యం, సరుకులు పద్య భాస్కర్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి పద్య జోష్ణ, వాసుబాబు, పేరాల జనార్ధన్, ఎడ్ల ప్రసాద్, వనమా జయకుమార్, బుర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

ఈపంట నమోదు పర్యవేక్షిస్తున్న ఎఒ టి బాలాజీ గంగాధర్

ఈ పంట నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రైతులు అందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని ఎఒ టి బాలాజీ గంగాధర్ సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ పంట నమోదును శనివారం పర్యవేక్షించారు. రైతులు తమ పరిధిలోని వ్యవసాయ సహాయ సంచాలకులను కలిసి ఈ పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. రైతులు తాము వేసిన పంట రకం, విత్తిన తేదీ తదితర వివరాలతో ఈ పంట నమోదు చేస్తారని తెలిపారు. పట్టాదారు పాసుబుక్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ జిరాక్సులతో గ్రామ వ్యవసాయ సహాయ సంచాలకులను కలవాలని కోరారు. కౌలు రైతులైతే కౌలు రైతు కార్డులను పొంది ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఇఒ సుధాకరరావు

ఔషధ మొక్కలతో ఆరోగ్యం

ప్రజాశక్తి - అద్దంకి

ఐఈఈఆర్‌డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఔషధ మొక్కల బోర్డు ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆర్థిక సౌజన్యంతో స్కూళ్లలో ఔషధ మొక్కలు శనివారం నాటారు. ఈసందర్భంగా ఎంఇఒ బి సుధాకరరావు మాట్లాడారు. ఉరుకులు, పరుగుల జీవితం క్షణం తీరికలేని వ్యవహారాలు వెరసి మనిషి జీవిత మూలాలను మర్చి పోతున్న తరుణమిదని అన్నారు. ఉన్నతమైన జీవితాన్ని అందుకునే గమనంలో ప్రకృతి అందించిన అద్భుతాలను విస్మరిస్తున్న కాలమిదని చెప్పారు. రాబోవు అనారోగ్య విపత్తులను ఎదుర్కొనే విధంగా ఐఈఈఆర్‌డి స్వచ్ఛంద సంస్థ ఉచితంగా స్కూళ్లల్లో ఔషధ మొక్కలు నాటడం అభినందనియం అన్నారు. ఐఈఈఆర్డి సంస్థ అధ్యక్షులు బి కిరణ్ చంద్ మాట్లాడుతూ మన పూర్వీకుల వైద్య విధానంలో ఔషధం మొక్కలు కీలక పాత్రను పోషించాయని అన్నారు. నేటి సమాజంలో ఔషధ మొక్కలపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. నేటి సమాజంలో ఔషధ మొక్కలపై ప్రజలు, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా రాబోయే రోజుల్లో ఆయుర్వేదంలో నిష్ణాతులైన వైద్యులతో ఉచిత అవగాహన, శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా చేయడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. మండలంలోని సింగరకొండ గురుకుల పాఠశాల, ధర్మవరం, రెడ్డిపాలెం, కలకూరు గ్రామాల పాఠశాల ఆవరణలో వేప, తులసి, అలోవీర, అశ్వగంధ, బ్రహ్మి, ఉసిరి, తమలపాకు, ఎర్రచందనం, ఇన్సూరెన్స్ ప్లాంట్, రణపాల, నల్ల పసుపు, పుదీనా, సన్న ఔషధ మొక్కలను నాటారు. కార్యక్రమంలో సిఆర్‌ఎంటిలు టి శంకర్, ఎం రమేష్, రిసోర్స్ పర్సన్స్ వికాస్, బి రాంబాబు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న ఇఒఆర్‌డి మల్లికార్జునరావు

పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - రేపల్లె

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య పనులు, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈఓపిఆర్డి మల్లికార్జునరావు పేర్కొన్నారు. బేతపూడి పంచాయతీలో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్యం శనివారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని అన్నారు. కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా నివారణకు మందు పిచికారీ, తుప్పల తొలగింపుతో సహా బావులు, కుళాయిలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా పనులు చేపట్టారు. కీటకాల నాశనానికి బ్లీచింగ్ చల్లారు. దోమల వ్యాప్తి నివారణకు స్ప్రేయింగ్ పనులను మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు దోమల నివారణ ఆవశ్యమని అన్నారు. అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఇంటిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఎంపిడిఒగా ఊహారాణి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎంపిడిఒగా పని చేసిన మల్లికార్జునరావు ఉద్యోగ విరమణ చేయడంతో ఈఓపిఆర్ అండ్ ఆర్ డి ఊహారాణికి (ఎఫ్ఎసి) బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. మల్లికార్జునరావు ఆమెకు శనివారం రికార్డులు అప్పగించారు.

కారంచేడులో రచ్చకెక్కుతున్న విభేదాలు

- ఒకరిపై ఒకరు దాడికి యత్నం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరువర్గాలు

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు పంచాయతీలో వర్గ పోరు రోజు రోజుకు తీవ్రమౌతుంది. ఒకే పార్టీకి చెందిన పాలకవర్గం రెండుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం పరిపాటిగా మారింది. వివరాల్లోకెళ్తే గత నెలలో జరిగిన పంచాయతీ టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయని ఒక వర్గం మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే దానిలో ఎటువంటి అవకతవకలు లేవని, సక్రమంగానే జరిగాయని, కార్మికులకు సంబంధించిన అన్ని యధావిధిగానే అమలు చేస్తామని సర్పంచి వర్గం రెండు రోజుల క్రితం కార్మికులు, కొంత మంది పంచాయతీ సభ్యులతో ఎంపిడిఒ కార్యాలయాన్ని చుట్టుముట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా శనివారం 7వ వార్డు సభ్యులు ఆదిలక్ష్మి మరి కొంతమందితో పంచాయతీ కార్యాలయానికి వచ్చి సర్పంచిపై దురుసుగా మాట్లాడారని, కులం పేరుతో దూషించి అవమానపరిచారని ఆరోపించారు. పంచాయతీ తమదేనని, తాము దయ తలచి ఓట్లు వేస్తే గెలిచారని, తాము ఎలా చెబితే అలాగే నడుచుకోవాలని ఆదిలక్ష్మి మరి కొంత మందితో తనపై దాడి చేయడానికి ప్రయత్నించిందని సర్పంచి బాలిగ శివపార్వతి చెప్తున్నారు. అదే పార్టీకి చెందిన రెండో వర్గం తాము పంచాయతీకి కార్మికులకు సక్రమంగా జీతాలు విషయమై మాట్లాడటానికి వెళ్లినట్లు చెప్పారు. పంచాయతీలోకి ఎందుకు వచ్చారని సర్పంచ్ శివ పార్వతి తమపై దురుసుగా ప్రవర్తించిందని, దీంతో ఘర్షణ వాతావరణం నెలకొందని ఆదిలక్ష్మి చెప్తున్నారు. ఈ విషయమై రెండు వర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నట్లు సమాచారం. ఘర్షణ జరిగే సమయంలో పంచాయతీ వద్ద ఇరువురు పోలీసులు ఉండటం గమనార్హం. 2019 నుంచి ఇప్పటివరకు వరుసగా రెండోసారి ఎన్నికైన సర్పంచి, వార్డు సభ్యులు మొదట్లో సఖ్యతగా ఉన్నప్పటికీ ఇటీవల ఒకే పార్టీకి చెందిన వార్డు సభ్యులు రెండు వర్గాలు విడిపోయారు. దీంతో ప్రతి విషయంలోనూ పంచాయతీ వ్యవహారాల్లో సర్పంచి వర్గానికి, ఆదిలక్ష్మి వర్గానికి ఎడ ముఖం, పెడ ముఖంగా ఉంటూ ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం అధికారులకు తలనొప్పిగా మారినట్లు చెబుతున్నారు. స్థానిక ఎంఎల్ఎ జోక్యం చేసుకొని పంచాయతీలో విభేదాలు చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

మంత్రి కలిసిన బీసీ సంఘం నాయకులు

బీసీల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బీసీల సంక్షేమానికి టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎపి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారని ఐలవరం గ్రామానికి చెందిన బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులిమి డోలా శివకుమార్ తెలిపారు. మంత్రి సవితను కలిసి బీసీల సమస్యలు, సంక్షేమం కొరకు చేపట్టవలసిన చర్యలు వివరించినట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతి, అభివృద్ధి టిడిపి పాలనలోనే జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ సెల్ చీరాల మండల ఉపాధ్యక్షులు విన్నకోట జగదీష్, బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పి హరిబాబు ఉన్నారు.

బాలకార్మిక వ్యవస్థపై అవగాహన కల్పిస్తున్న షాడో సంస్థ

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని ఎఎల్ఓ రామకృష్ణ అన్నారు. చైల్డ్ లేబర్ డ్రైవ్ సందర్భంగా పట్టణంలోని వివిధ దుకాణాల్లో షాడో సంస్థ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాడోస్ సంస్థ ప్రతినిధి రాజా సాల్మన్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలని అన్నారు. బాల కార్మికులుగా ఎవరైనినైనా గుర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వరరావు, ఎఎస్ఐ సెల్వ రాజ్, కానిస్టేబుల్ సాంబయ్య, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ ప్రియ, రాము, కిషోర్, షాడోస్ సిబ్బంది భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల నగదు ఉపసంహరణకు ట్రెజరీ అనుమతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గుర్రం మురళీమోహన్

సిపిఎస్ ఉద్యోగులు తాము దాచుకున్న సొమ్ములో 25 శాతం పాక్షిక ఉపసంహరణ చేసుకొనేందుకు ట్రెజరీ శాఖ ఆదేశాలను విడుదల చేసిందని సిపిఎస్ జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశల్లో ఆన్లైన్లో అప్లై చేసుకునే విధంగా మార్గదర్శకాలు విడుదలయ్యాయని తెలిపారు. మొదటి దశలో సబ్ స్క్రైబ్ చేసి ఆన్లైన్లో సెల్ఫ్ డెక్లరేషన్ ఫామ్, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్ కాపీ, పాన్ అప్లోడ్ చేసిన తర్వాత ప్రింట్ తీసుకుని డిడిఓతో సంతకం చేయించి సంబంధిత ట్రెజరీలో సబ్మిట్ చేయాలన్నారు. మూడేళ్ళు పూర్తయిన ప్రతి సిపిఎస్ ఉద్యోగి ఉపసంహరణకు అర్హుడని తెలిపారు. ఒకసారి ఉపసంహరణ చేసిన తర్వాత మరల తిరిగి ఐదేళ్ల తర్వాత మాత్రమే ఉపసంహరణకు అవకాశం ఉంటుందన్నారు. 3సార్లు మాత్రమే పాక్షిక ఉపసంహరణ చేసుకోగలరని తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

- ఇందిరా కాలనీ వాసులకు జడ్జి ప్రశాంతి సూచన

ప్రజాశక్తి - పర్చూరు

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండ ఉంటాయని సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి అన్నారు. వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. స్థానిక ఇందిరా కాలనీలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై కాలనీ వాసులకు ఆమె అవగాహన కల్పించారు. అనారోగ్యం బారిన పడిన వెంటనే సమీపంలోని హాస్పిటల్కు వెళ్ళి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కాలనీ వాసులకు చెప్పారు. మురుగు నీరు నిల్వ ఉండ కుండ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచుకోవాలని అన్నారు. అనంతరం అందరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమణి, కరి ప్రవీణ్, వైద్యులు గౌతమ్, ఏకాంబరేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ప్రారంభిస్తున్న జడ్జి ప్రశాంతి

ఆరోగ్యమే మహాభాగ్యం : జడ్జి సుధ

ప్రజాశక్తి - వేటపాలెం

ఆరోగ్యమే మహా భాగ్యమని సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీస్ కమిటీ మండల చైర్మన్ ఎం సుధ అన్నారు. మండలంలోని రామన్నపేట పంచాయితీ వినాయక నగర్లో లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ట్రైబల్స్ మహిళలు ఫ్యామిలీ ప్లానింగ్ లేకుండా ఎక్కువ మంది పిల్లలకు జన్మనిచ్చి వారిని పెంచడానికి తీవ్ర కష్టాలు పడుతున్నారని అన్నారు. చిన్న వయసులోనే ఇద్దరు, ముగ్గురు పిల్లలు పుట్టడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75ఏళ్లు గడిచినప్పటికీ ట్రైబల్ పీపుల్స్ ఇప్పటికీ అడవుల్లోనే జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎంహెచ్ఒ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలను వివరించారు. రక్తహీనత, పౌష్టి కాహారం గురించి తెలిపారు. యానాది సంగం నాయకులు వేటగిరి సంజీవరావు, జి నరేష్ మాట్లాడుతూ సంఘాల్లో 30శాతం మందికి ఆధార్ కార్డులు లేవని తెలిపారు. తక్షణం ఆధార్ కార్డులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహనా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ స్వాతి కిరణ్, డాక్టర్ సాయి వైష్ణవి, సిహెచ్ఓ గురవమ్మ, జడ్జి నిషాద్ నాజ్ షేక్, మెజిస్ట్రేట్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ సిడిపిఓ ఎం సుచిత్ర, బార్ ప్రెసిడెంట్ జి రమేష్ బాబు, రామకృష్ణా రెడ్డి, ప్రసాద్, ఈశ్వరిరెడ్డి, ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎం విజయలక్ష్మి, రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, సర్పంచ్ కె రమణ పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో మాట్లాడుతున్న జడ్జి సుధ

పారిశుద్య సిబ్బందిపై కమిషనర్ ఆగ్రహం

ప్రజాశక్తి - బాపట్ల

జనావాసాలమద్య ముళ్ల పొదలు పెరిగినప్పటికీ ఆ ప్రాంత పారిశుద్య సిబ్బంది ఏమి చేస్తున్నారని కమిషనర్ నిర్మల్కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలోని 5వ వార్డు రైలు పేటలో ఆయన శనివారం పర్యటించారు. ముళ్ళ చెట్ల పొదల్లో విష సర్పాలు ఉండే అవకాశం ఉన్నందున తక్షణం తొలగించాలని ఆదేశించారు. కమిషనర్కు వార్డు నాయకులు నక్కల సీతారామయ్య, గిరిజారాణి, తిరువీధుల శంకర ప్రసాద్, మహమ్మద్ ఖాన్ సమస్యలు వివరించారు.

పారిశుద్యం పరిశీలిస్తున్న కమిషనర్ నిర్మల్కుమార్

ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - వేటపాలెం

పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో బరోడాలో పెరోల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్న ఒంగోలుకు చెందిన విద్యార్థికి సహకారం కోరారు. పట్టభద్రుల సంఘం సత్వరం స్పందించి విద్యార్థి పాదర్తి రాజ మహేష్ ఉన్నత చదువుకు తోడ్పాటుగా రూ.5వేల విలువైన చెక్కును విద్యార్థి తండ్రికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ సంఘం సహకారం కోరిన వారికి ఎంతో కొంత సహాయం చేయాలనే తలంపుతో సభ్యుల తోడ్పాటుతో సహాయం చేస్తున్నట్లు తెలిపారు. జాండ్రపేటలోని బివి అండ్ బిఎన్ ప్రభుత్వ జెడ్పి హైస్కూల్ ఉపాధ్యాయుల వినతి మేరకు పాఠశాలకు 10కుర్చీలు అందజేశారు. సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక కళా వేదిక నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. దానిని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి చుండూరి నాగాంజనేయులు, రావి మస్తాన్రెడ్డి, గుగ్గిలం శ్రీహరి, పాదర్తి కృష్ణమూర్తి, పూల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓలేరు ఇసుక రీచ్ పరిశీలిస్తున్న అధికారులు

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక రీచల్ మినహా ఇతర ప్రాంతాల్లో ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు ఎం శ్రీనివాసరావు హెచ్చరించారు. మైనింగ్ ఎడిఎతో కలిసి ఓలేరు, పెదలంక గ్రామాల్లో ఇసుక రీచులను ఆయన శనివారం పరిశీలించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పరిశీలించగా అనుమతి లేని రీచ్ల నుండి ఇసుక తరలిస్తున్నట్లు పరిశీలనలో వెలుగు చూసిందని తెలిపారు. వీటిని నివారించేందుకు నదిలోకి వెళ్లే రహదారులను మూసివేయాలని విఆర్ఒలను ఆదేశించారు. అవసరమైతే జెసిబిలతో గుంటలు చేసి బండ్ల రాకపోకలు లేకుండా చూడాలని సూచించారు. కృష్ణా నదికి వరద నీరు వస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పంచాయతీ, రెవెన్యూ, వైద్య అధికారులు సిద్ధంగా ఉండాలని కోరారు.

పందిళ్ళమ్మ శిడి మహోత్సవం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి స్టేజి బజార్ నందు ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి పందిళ్ళమ్మ అమ్మవారి సిడి మహొూత్సవం ప్రారంభమై అమ్మవారి దేవ స్థానం వరకు ఊరేగింపుగా చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక శాంతి నికేతన్ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి సుశీల మాట్లాడుతూ నాసిక కోటి వీరయ్య తరం తరువాత ఆ బాధ్యతలు గుంటూరు శ్రీనివాసరావు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో అమ్మవారికి పసుపు కుంకుమ సారి పంపిస్తున్నట్లు తెలిపారు.

జీవిత బీమాపై జిఎస్‌టి రద్దు చేయాలి

ఒంగోలు ఎంపీ మాగుంటకు వినతి

ఎంపీ మాగుంటకు వినతిపత్రం ఇస్తున్న ఎల్ఐసిఎఓఐ ప్రతినిధులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జీవిత బీమా, ఆరోగ్య బీమాపై విధిస్తున్న జిఎస్‌టిని రద్దు చేయాలని కోరుతూ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఓఐ), ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) నాయకులు కోరారు. మాగుంటను శనివారం కలిసి ఈ మేరకు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రజలు తమ కుటుంబ రక్షణ కోసం, ఆర్థిక భద్రత కోసం జీవిత బీమా, ఆరోగ్య బీమా తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా ప్రజలకు అందించాలన్నారు. అయితే ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో ప్రజలే తమ భద్రత కోసం జీవిత బీమాను, ఆరోగ్య బీమాను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ పట్ల అవగాహనతో స్వచ్ఛందంగా తీసుకుంటున్న వారిని ప్రభుత్వం అభినందించాల్సింది పోయి వారిపై 18 శాతం జిఎస్‌టిని వసూలు చేయడం దారుణమన్నారుమరోవైపు ఈ సంవత్సరం బడ్జెట్ లో ఆరోగ్య బీమాకు సెక్షన్ 80 (డి) ద్వారా ఇచ్చే పన్ను రాయితీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ పథకాలకు పెట్టుబడి రూపంలో నిధులను అందిస్తున్న ఎల్ఐసిని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఇన్సూరెన్స్ బిల్లును తీసుకొస్తుందన్నారు. ఐఆర్‌డిఎఐ బీమా నిబంధనల్లో మార్పులు చేసి ఉద్యోగులు, ఏజెంట్లు వత్తిని దెబ్బతీసే పని చేస్తుందన్నారు. వీటన్నిటిని పార్లమెంట్‌లో ప్రస్తావించి, జిఎస్‌టిని రద్దు చేసి ప్రజలపై భారాన్ని తగ్గించాలని, ఎల్ఐసి సంస్థను కాపాడేందుకు, ఉద్యోగులు ఏజెంట్లకు రక్షణ కల్పించేందుకు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసిఎఓఐ ఒంగోలు బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్లు, సిహెచ్‌వి. సుబ్బారెడ్డి, నాయకులు కె. బాలచంద్రం, బి.వెంకటరావు, ఎం. సుబ్బారావు, ఆర్. శ్రీనివాసరావు, సిహెచ్. నరసింహారావు, బివి. రమణయ్య, ఐసిఇయు ఒంగోలు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు బి.కేశవరావు, పి.శ్రీనివాసరావు, నాయకులు టి.కోటేశ్వరరావు ఎస్‌వి. మల్లికార్జునరావు, డి.విద్యాధర్, పి.కోటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, సిహెచ్‌వి. ప్రసాద్, టి.ఎం.శరత్ చంద్ర, జి.ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయండి

ఒంగోలు ఎంపీ మాగుంటకు కెవిపిఎస్ వినతి

ఎంపీ మాగుంటకు వినతి పత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని, 41ఎ నోటీసు పేరుతో స్టేషన్ బెయిల్ ఇవ్వడం రద్దు చేయాలని కెవిపిఎస్ నేతలు కోరారు. ఈ మేరకు రాంనగర్ 2 వలైన్‌లోని మాగుంట కార్యాలయంలో ఎంపీ మాగుంటను కెవిపిఎస్ నేతలు శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, వివిధ జిల్లాల్లో జరుగుతున్న ఘటనలను చూసి దళితులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. దళితులకు రక్షణ కల్పించే చట్టాన్ని యంత్రాంగం సక్రమంగా అమలు చేయకపోవడంతో దళితులకు రక్షణ కరువవుతుందన్నారు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం–రాష్ట్రంలో సక్రమంగా అమలు కావడం లేదని కెవిపిఎస్ సర్వేలో వెల్లడైందని. దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, వివక్షలు జరిగిన ప్రతిచోటా కెవిపిఎస్‌తో కలసి ప్రజాసంఘాలు పోరాడుతున్నాయన్నారు. ఎఫ్ ఐఆర్ నమోదు నుండి చట్ట అమలు వరకు అడ్డంకులు మొదలవుతున్నాయని, పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేసి స్టేషన్ బెయిల్ ఇవ్వడంలో ముందుంటున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం ప్రత్యేక చట్టమైనా ఇతర కేసులాగే అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని, రాష్ట్ర, జిల్లా, మండల విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు అమలుకు నిధులు, బాధితులకు భరోసా ఇవ్వడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. బాధితులకు, సాక్షులకు రక్షణ, ఇతర సౌకర్యాలు నీరుగారిపోతున్నాయని, రాష్ట్రంలో దళితుల ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకు రక్షణగా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని వారు కోరారు. జాతీయ స్థాయిలో దళితులకు 2.5 లక్షల కోట్ల బడ్జెట్ నిధులు ఇవ్వాలని వారు కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, వేశపోగు మోజేష్, తొట్టెంపూడి రామారావు పాల్గొన్నారు

చిరుద్యోగులపై వేధింపులు

రాష్టంలో అధికారం మారింది. మొన్నటి వరకూ ప్రతిపక్షంలో ఉన్న చిన్న చితక నేతలందరూ అధికారాన్ని ఆస్వాదిస్తున్నారు.తమ గ్రామాల్లో, మండలాల్లో పెత్తనం చెలాయించేందుకు మొదటగా చిరు ఉద్యోగులను ఎంచుకున్నారు. పొదుపు సంఘాలు, ఉపాధి హామీ ,మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న వారిని తప్పించి తమ వారిని నియమించే పనులకు శ్రీకారం చుట్టారు. తొలగించాలనుకున్న చిరుదోగ్యుల జాబితాలు సిద్ధం చేశారు. దీంతో వైసిపి ప్రభుత్వ హయాంలో కంటే కూటమి ప్రభుత్వంలోనే రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని చిరు ఉద్యోగులను ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరుద్యోగులను రాజకీయ వేధింపులకు గురి చేయడం తగదంటున్నారు. గతంలో తాము తమ హక్కుల సాధన కోసం సమ్మె బాట పట్టిన సమయంలో స్కీమ్ వర్కర్లకు కూటమి నేతలు సంఘీభావం ప్రకటించారని, శిబిరాల వద్దకు వచ్చి తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే మీ కోర్కెలను తీర్చడమే కాకుండా, రాజకీయ వేధింపులు కూడా లేకుండా చేస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్కీం వర్కర్లపై పెద్ద ఎత్తున రాజకీయ వేధింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు జిల్లాల లోను చిరు ఉద్యోగులైన వివోఏ,ఫీల్డ్ అసిస్టెంట్లు,అంగన్వాడి,మిడే మీల్స్, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు తీవ్రమైయ్యాయి.ఇప్పటికే బాపట్ల జిల్లాలో సుమారు 300 మందికి పైగా యానిమేటర్లు ,400 మంది మధ్యాహ్న భోజన కార్మికులు,500 పైగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఈపాటికే అధికార పార్టీ నేతలు తొలగించారని తెలుస్తుంది. కొన్ని చోట్ల అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తట్టుకోలేక అంగన్‌వాడీలు రాజీనామా చేశారు. అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న స్కీం వర్కర్లను రాజకీయ వేధింపులకు గురిచెయ్యడం తగదంటున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న చిరు ఉద్యోగులుగా ఉన్న తాము తమ విధులను నిర్వర్తిస్తు వస్తున్నామని, రాజకీయ నాయకుల తమ వేధింపులు విరమించుకోవాలని వారు కోరుతున్నారు.

అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలు అయిపోయాయి. ప్రభుత్వం ఎంపిక చేసిన రీచ్ లేవి జిల్లాలో లేకపోవడంతో ఇసుక అవసరమైన వారంతా గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుంది. ఇదంతా భారంగా మారడంతో నిర్మాణ రంగానికి ఇసుక దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. గుండ్లకమ్మ, కృష్ణా పరివాహక ప్రాంతం నుంచి ఇసుక లభ్యత ఉంది. ప్రభుత్వం ఈ ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లను అందుబాటులోకి తేలేదు. కృష్ణా నదిలోని లంకల నుంచి ఇసుక తేవాలనుకున్నారు. ఎగువ నుంచి నీరు రావడంతో ఇప్పట్లో అక్కడ నుంచి ఇసుక వచ్చే పరిస్థితి లేదు. గాజుర్లంక, జువ్వలకుంట గ్రామాలలోని రేవుల వద్ద ఇసుక త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. ఇసుక అక్రమార్కులు రంగంలో కొచ్చారు.ప్రభుత్వ భూములు,వాగులు, చెరువుల్లో ఉన్న ఇసుక, మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.కొత్తగా అధికారంలో కొచ్చిన కూటమి నేతల కనుసన్నల్లో ఈ అక్రమాలు జరుగుతున్నాయి.

ఇనాం భూముల సమస్య పరిష్కారం కోసం అధికారులు కదిలారు. నూతన ప్రభుత్వంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తీసుకున్న చొరవతో ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి పెట్టింది. పర్చూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రైతులు గత 80 సంవత్సరాలుగా ఈనాం ఎస్టేట్ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులు సాగు చేసుకుంటున్న ఇనాం భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు, ఇతర యాజమాన్య హక్కు పత్రాలు కానీ లేకపోవటం వల్ల ప్రభుత్వం పరంగా అందించే ఎటువంటి సంక్షేమ పథకాలు, సబ్సిడి పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దష్టికి తీసుకెళ్లారు. ఈనాం ఎస్టేట్ భూముల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ ను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్రప్రభుత్వం వివిధ సంస్థలు, రైతులు, వినియోగదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత మెరుగు పరచేందుకు కేరళ రాష్ట్రంలో అమలులో వ్యవస్థ తరహా పంపిణీ కోసం కసరత్తు చేపట్టింది. తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులతో పాటు చింతపండు, కారం, పసుపు, ఉప్పు, మినుములు తదితర వస్తువులను అందజేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

నూతన ప్రభుత్వంలో జిల్లాల అభివద్ధిపై నివేదికలు రూపొందిస్తున్నారు.పారిశ్రామికంగా అభివృద్ధి చేందేందుకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయన్న విషయాలపై పలు శాఖల అధికారులు ద్వారా నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ప్రకాశం జిల్లాలో దొనకొండ ప్రారిశ్రామికవాడ,ఎయిర్‌పోర్ట్స్, సముద్రతీరంలో పోర్టుల ఏర్పాటు, నూతన సెజ్‌ల రూపకల్పన, బాపట్ల జిల్లాలో ఆక్వా పార్క్, నిజాంపట్నం పోర్ట్ విస్తరణ, వాడరేవు పోర్టు నిర్మాణం, చీరాల చేనేత పార్కు, బీచ్‌ల అభివద్ధి, వైద్య కళాశాల నిర్మాణాలపై నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పారిశుధ్య కార్మికుడికి పరామర్శ

కార్మికుడిని పరామర్శిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

విధి నిర్వహణలో గాయపడి రిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ పారిశుధ్య కార్మికుడు శీలం గిరిబాబును ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు శనివారం పరామ ర్శించారు. గిరిబాబు శనివారం ఉదయం విధులు నిర్వహించే క్రమంలో సున్నపు బస్తాలను లాగుతూ వెనక్కి పడటంతో ఆయన తలకు దెబ్బతగిలింది. దీంతో ఆయన రిమ్స్ వైద్యశాలలోని ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులు వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గిరిబాబుకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరామర్శిం చిన వారిలో యూనియన్ గౌరవాధ్యక్షుడు టి.మహేష్, జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి టి విజయ, యూనియన్ నాయకులు మొండెం బాబు, కాకుమాను వెంకటేశ్వర్లు, కొర్నెపాటి చిన్న తదితరులు ఉన్నారు.